తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నారరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
19 అక్టోబర్ 2025
సంపుటి 61
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## కష్టాల్లో పద్మశ్రీ మొగులయ్య
### - ఆదుకుంటానన్న కేటీఆర్

- బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ను కలిసిన పద్మశ్రీ దర్శనం మొగులయ్య
- కంటి చూపు సమస్య.. వైద్యానికి కేటీఆర్ పూర్తి భరోసా
- హయత్‌నగర్ ఇంటి స్థలం వివాదంపై రంగారెడ్డి కలెక్టర్‌కు ఫోన్

☞ 2

### తల్లిదండ్రులను పట్టించుకోకపోతే
# వేతనంలో 15% కోత
### – రేవంత్ రెడ్డి హెచ్చరిక

- శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్య
- తల్లిదండ్రులను పట్టించుకోకపోతే 15 శాతం వరకు కోత విధిస్తామని వెల్లడి
- తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అన్న ముఖ్యమంత్రి





తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 18 : తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనంలో 10 నుంచి 15 శాతం కోత విధించి ఆ మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతా జమ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే, ఉద్యోగుల జీతం వారి ఖాతాలో జమ అయిన వెంటనే, కొంత మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతాలో వేసేలా చట్టం తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. శ్రీకాంతాచారి, వేణుగోపాల్ రెడ్డి, ఈషాన్ రెడ్డి, యాదయ్య లాంటి

☞ 2

## బీసీ రిజర్వేషన్ల పోరుతో దద్దరిల్లిన తెలంగాణ



- స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు బీసీల పట్టు
- 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో తెలంగాణ బంద్‌కు పిలుపు
- రాష్ట్రవ్యాప్తంగా డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- బంద్‌కు బీఆర్ఎస్ సహా పలు పార్టీలు, సంఘాల మద్దతు
- దొరికిందే ఛాన్సని దండుకుంటున్న క్యాబ్ లు
- ఉప్పల్ నుంచి హనుమకొండకు రూ.700 వసూలు

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 18 : స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో తెలంగాణలో బంద్ విజయవంతమైంది. బీసీ సంఘాలు 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఇచ్చిన పిలుపునకు రాష్ట్రవ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. బంద్ ప్రభావంతో ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోగా, వ్యాపార, వాణిజ్య ......

2



### భారత్-పాక్ సరిహద్దుల్లో
## బండి సంజయ్ పర్యటన..
### పంజాబ్ వరద బాధితులకు హామీ

- భారీ వరదల కారణంగా నీట మునిగిన 2 వేలకు పైగా గ్రామాలు
- వరద బాధితులను పరామర్శించిన బండి సంజయ్
- ప్రకృతి కోపం గురుదాస్‌పూర్‌ను దెబ్బతీసిందన్న బండి సంజయ్

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 18: పంజాబ్ రాష్ట్రంలో వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటించారు. పాకిస్థాన్ సరిహద్దుల్లోని గురుదాస్‌పూర్ జిల్లా నంగ్లీతో పాటు పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. పంజాబ్‌లో భారీ వర్షాలు, వరదల కారణంగా 2 వేలకు పైగా గ్రామాలు నీట మునిగాయి. దాదాపు నాలుగు లక్షల మందికి పైగా ప్రజలు నష్టపోయారు. బీఎస్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

మిగతా 2 లో..

## నా మాట తప్పయితే రాజకీయ సన్యాసం తీసుకుంటా - ఈటల రాజేందర్

- 52 శాతం ఉన్న బీసీలను 42 శాతంగా చూపించారన్న ఈటల
- తమిళనాడు తరహాలో సర్వే చేసి బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్
- గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు బీసీలను వంచించాయని విమర్శ



తరంగాలు / డెస్క్ : బీసీ రిజర్వేషన్ల విషయంలో తాను చేసిన ఆరోపణలు అవాస్తవమని తేలితే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని, ఎక్కడైనా చర్చకు సిద్ధమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. బీసీ బంద్‌లో భాగంగా జూబ్లీ బస్టేషన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బీసీల విషయంలో అనుసరిస్తున్న వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయడం సాధ్యం కాదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారని ఈటల గుర్తుచేశారు. వాస్తవాలు తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్న బీసీ జనాభా లెక్కలు పూర్తిగా తప్పులతడక అని, 52 శాతం ఉన్న బీసీలను 42 శాతంగా చూపడం కాకి లెక్కలు చెప్పడమేనని విమర్శించారు. ప్రభుత్వం నామమాత్రంగా కమిషన్లు వేస్తోందే తప్ప, వాటిని అమలు చేయడంలో నిజాయతీ చూపడం లేదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా బీసీల విషయంలో ఇలాగే వ్యవహరించిందని ఈటల. ..

మిగతా 2 లో..

## అంబర్ పేట ర్యాలీలో కిందపడిన వీహెచ్

- బీసీ బంద్‌కు మద్దతుగా అంబర్‌పేటలో ర్యాలీ
- బంద్‌లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు
- వీహెచ్‌ను లేపి సపర్యలు చేసిన నాయకులు



తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 15 : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు నేడు బంద్‌కు పిలుపునిచ్చాయి. హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో బంద్‌కు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఎంపీ వి. హనుమంతరావుతో సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ సందర్భంగా ఫ్లెక్సీ పట్టుకుని ముందు నడుస్తున్న వి. హనుమంతరావు బ్యానర్ తట్టుకుని ఒక్కసారిగా ముందుకు పడిపోయారు. వెంటనే నాయకులు ఆయనను పైకి లేపి సపర్యలు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ విజయవంతమైంది. యజమానులు స్వచ్ఛందంగా దుకాణాలు బంద్ చేశారు.

## పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది : రాజ్‌నాథ్ సింగ్

- లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను సందర్శించిన కేంద్రమంత్రి
- ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనన్న రాజ్‌నాథ్ సింగ్
- భారత్ క్షిపణి సామర్థ్యాల నుంచి పాక్ తప్పించుకోలేదని వ్యాఖ్య



## ఒకవైపు అడ్డుకుంటూ..
## మరోవైపు బంద్‌లో పాల్గొంటారా? - కొండా సురేఖ



- స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్రవ్యాప్త బంద్
- ఆందోళనలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ
- బీసీ రిజర్వేషన్లు ఆగడానికి బీజేపీనే కారణమని ఆరోపణ
- గవర్నర్ సంతకం చేయకుండా బిల్లును కేంద్రానికి పంపారన్న మంత్రి
- బంద్‌లో పాల్గొంటూ బీజేపీ డ్రామాలు ఆడుతోందని విమర్శ

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 18 : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రిజర్వేషన్ల అమలును అడ్డుకున్నదే బీజేపీ అని, ఇప్పుడు అదే పార్టీ బంద్‌లో పాల్గొంటూ డ్రామాలు ఆడుతోందని ఆమె ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే .....

2

### తెలంగాణలో వైద్య విద్యార్థులకు తీపి కబురు..
## భారీగా పెరిగిన ప్రభుత్వ పీజీ సీట్లు

- ప్రభుత్వ పీజీ వైద్య కళాశాలల్లో 102 ఎండీ సీట్ల పెంపు
- సీట్ల పెంపునకు ఆమోదం తెలుపుతూ జాబితా విడుదల చేసిన ఎన్ఎంసీ
- మొత్తం 1376కు చేరిన ప్రభుత్వ పీజీ సీట్ల సంఖ్య
- అత్యధికంగా హైదరాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రిలో 23 సీట్ల పెంపు
- ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్ వంటి కీలక విభాగాల్లో పెరిగిన సీట్లు
- మరో 50 డీఎన్‌బీ సీట్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు



2

# కష్టాల్లో పద్మశ్రీ మొగులయ్య.. ఆదుకుంటానన్న కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు న్యూస్ / డెస్క్ : పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రముఖ కిన్నెర వాద్య కళాకారుడు దర్శనం మొగులయ్యకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. ఆరోగ్యం, ఇంటి స్థలం సమస్యలతో ఇబ్బంది పడుతున్న మొగులయ్యకు అన్ని విధాలా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈరోజు కేటీఆర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన మొగులయ్య, తన కష్టాలను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా మొగులయ్య యోగక్షేమాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. కొంతకాలం గా తన కంటిచూపు మందగించి ఒదని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్నానని మొగులయ్య చెప్పడంతో కేటీఆర్ వెంటనే స్పందించారు. హైదరాబాద్‌లోని ప్రఖ్యాత ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్యం అందించే బాధ్యతను తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అనంతరం, గత బీఆర్ఎస్



ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొందరు వ్యక్తులు సృష్టిస్తున్న ఇబ్బందులను మొగులయ్య కేటీఆర్‌కు వివరించారు. వారు కోర్టు కేసులతో వేధిస్తున్నారని, తాను నిర్మించుకున్న చిన్న గదిని సైతం కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తక్షణమే స్పందించిన కేటీఆర్, అక్కడికక్కడే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. మొగులయ్యకు కేటాయించిన భూమి విషయంలో న్యాయం చేయాలని, ఆయనకు, ఆయన కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని సూచించారు. న్యాయపరమైన కేసులను ఎదుర్కొనేందుకు కూడా పార్టీ తరఫున సహాయం అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఒకప్పుడు అడవుల్లో కిన్నెర వాయించుకునే తనను గుర్తించి, ప్రపంచానికి పరిచయం చేసింది నాటి ముఖ్యమంత్రి కేసీఆరే అని మొగులయ్య గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ అందించిన ప్రోత్సాహం వల్లే తనకు పద్మశ్రీ పురస్కారం దక్కిందని, ఆయన చేసిన మేలును ఎప్పటికీ మరువలేనని కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల పోరుతో దద్దరిల్లిన తెలంగాణ

మొదటిపేజీ తరువాయి.. కార్యకలాపాలు సైతం ఎక్కడికక్కడ ఆగిపోయాయి. బంద్‌లో భాగంగా బీసీ సంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు తెల్లవారుజామున 4 గంటల నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ఎదుట బైఠాయించి నిరసనలకు దిగారు. దీంతో ఒక్క బస్సు కూడా డిపోల నుంచి బయటకు రాలేదు. రాజధాని హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్ సహా రాజేంద్రనగర్, దిల్‌సుఖ్‌నగర్, హయత్‌నగర్ వంటి ప్రధాన డిపోలన్నీ బస్సులు లేక నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. జిల్లాలు, అంతర్రాష్ట్ర సర్వీసులు కూడా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ బంద్‌కు బీఆర్ఎస్‌తో పాటు ఇతర రాజకీయ పక్షాలు, వ్యాపార, వాణిజ్య వర్గాలు కూడా పూర్తి మద్దతు ప్రకటించాయి. దీంతో రాష్ట్రంలో దుకాణాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. మొత్తం మీద బంద్ విజయవంతం కావడంతో రాష్ట్రంలో జనజీవనం స్తంభించింది. డిపోల నుంచి బస్సులు



బయటకు రాకపోవడంతో క్యాబ్ లు పెద్ద సంఖ్యలో కనిపించాయి.. అంతేకాక క్యాబ్ డ్రైవర్లు చార్జీలు అడ్డగోలుగా పెంచేశారు. సాధారణ రోజుల్లో ఉప్పల్ నుంచి హనుమకొండకు రూ.300 తీసుకునే క్యాబ్ డ్రైవర్లు.. రూ.700 వసూలు చేశారు. దీంతో దీపావళి పండుగకు సొంతూరు వెళ్లే ప్రయాణికులు నిలువుదోపిడీకి గురయ్యారు. సోమవారం దీపావళి పండుగ నేపథ్యంలో వారాంతపు సెలవులు కూడా కలిసి వచ్చాయని ఊరు వెళ్లేందుకు బస్టాండ్ కు చేరుకున్న జనం బస్సుల కోసం పడిగాపులు కాశారు. బంద్ పై ముందస్తు సమాచారం లేక బస్ స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చిన్నారులు, వయోవృద్ధులు, మహిళలు గంటల తరబడి బస్టాండుల్లో ఉంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## తెలంగాణలో వైద్య విద్యార్థులకు తీపి కబురు..

# భారీగా పెరిగిన ప్రభుత్వ పీజీ సీట్లు

మొదటిపేజీ తరువాయి.. తెలంగాణలో పోస్ట్-గ్రాడ్యుయేట్ (పీజీ) వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) శుభవార్త అందించింది. రాష్ట్రంలోని 9 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా 102 ఎండీ సీట్లను పెంచుతూ శుక్రవారం కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ కళాశాలల్లో మొత్తం పీజీ సీట్ల సంఖ్య 1,274 నుంచి 1,376కు పెరిగింది. ఇది వైద్య విద్య ఆశావహులకు గొప్ప అవకాశంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. తాజాగా పెరిగిన సీట్లలో హైదరాబాద్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రి కళాశాలకు అత్యధికంగా 23 సీట్లు కేటాయించారు. ఆ తర్వాత నల్గొండ వైద్య కళాశాలకు 19, రామగుండం, సూర్యాపేట కళాశాలలకు చెరో 16 సీట్లు లభించాయి. నిజామాబాద్, సిద్దిపేటలలో ఎనిమిది చొప్పున, ఉస్మానియా, నిమ్స్, మహబూబ్‌నగర్‌లలో నాలుగేసి చొప్పున సీట్లు పెరిగాయి. మొత్తం 16 ఎండీ కోర్సుల్లో ఈ సీట్ల పెంపు జరిగింది. ముఖ్యంగా ఆర్థోపెడిక్స్‌లో 16, పీడియాట్రిక్స్‌లో 14, అనస్థీషియాలో 12, గైనకాలజీలో 10 సీట్లు పెరిగాయి. ఉస్మానియా ఆసుపత్రిలో కొత్తగా ఎండీ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 4 సీట్లకు అనుమతి లభించింది. రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను బలోపేతం చేసేందుకు మరిన్ని చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా, ఈ ఏడాది మరో 50 డీఎన్‌బీ (డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డ్) పీజీ సీట్లను ఏర్పాటు చేయడానికి కసరత్తు ప్రారంభించింది. భద్రాచలం, గజ్వేల్, కింగ్‌కోఠి, మిర్యాలగూడ, పెద్దపల్లి ఏరియా ఆసుపత్రుల్లో రేడియాలజీ, జనరల్ మెడిసిన్ వంటి కీలక విభాగాల్లో ఈ సీట్లను తీసుకురావాలని వైద్య ఆరోగ్య శాఖ భావిస్తోంది. ఇదే క్రమంలో, వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ)లో సూపర్ స్పెషాలిటీ (డీఎం) సీట్ల పెంపునకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ఎన్ఎంసీకి పంపినట్లు తెలిసింది. వీటికి త్వరలోనే అనుమతి లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరతను అధిగమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని ప్రభుత్వం యోచిస్తోంది.

# ఒకవైపు అడ్డుకుంటూ..

## మరోవైపు బంద్‌లో పాల్గొంటారా? - కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి.. డిమాండ్‌తో బీసీ జేఏసీ ఈరోజు రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌కు మద్దతుగా మంత్రి కొండా సురేఖ, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌తో కలిసి రేత్‌ఫైల్ బస్టాండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ బీజేపీ తీరుపై మండిపడ్డారు. తమ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో పూర్తి చిత్తశుద్ధితో ఉందని కొండా సురేఖ స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము చట్టసభల్లో బిల్లును ఆమోదించి, ఆర్డినెన్స్ కూడా జారీ చేశాం. గవర్నర్ గారు ఒక్క సంతకం పెట్టి ఉ ంటే ఈ సమస్యే ఉండేది కాదు. కానీ, బిల్లును ఆపాలనే కుట్రతోనే దానిని కేంద్రానికి పంపారు" అని ఆమె ఆరోపించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం జీవో జారీ చేస్తే, బీజేపీ నేతలే కోర్టుకు వెళ్లి దానికి అడ్డుపడ్డారని ఆమె గుర్తుచేశారు. ఒకవైపు చట్టపరంగా అడ్డంకులు సృష్టిస్తూ, మరోవైపు ఇప్పుడు బీసీల కోసం చేపట్టిన బంద్‌లో పాల్గొనడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని



మంత్రి కొండా సురేఖ విమర్శించారు.

# తల్లిదండ్రులను పట్టించుకోకపోతే వేతనంలో 15% కోత - రేవంత్ రెడ్డి హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి..
యువ విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. వేలాదిమంది విద్యార్థులు విశ్వవిద్యాలయాల్లో ఉ ంటూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని చెప్పారు. కానీ నాటి రాజకీయ పార్టీల నాయకులు నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకుని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారని అన్నారు. నిరుద్యోగ సమస్యను పట్టించుకోలేదని ఆరోపించారు. గత పాలనలో వారి కుటుంబ సభ్యులు, బంధు వర్గాన్ని శ్రీమంతులుగా చేయడం కోసమే పదేళ్ల పరిపాలన సాగిందని అన్నారు. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం కూలేశ్వరం అయి ఉండేది కాదని అన్నారు. లక్ష కోట్ల రూపాయలతో కట్టిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదని అన్నారు. తన ఫామ్ హౌ స్‌లో ఎకరా పంటపై రూ. 1 కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారని అన్నారు. ఎకరాకు కోటి ఆదాయం వచ్చే విద్యను, యువత, ప్రజలకు ఎందుకు నేర్పించలేదని ప్రశ్నించారు.

## భారత్-పాక్ సరిహద్దుల్లో

# బండి సంజయ్ పర్యటన..

## పంజాబ్ వరద బాధితులకు హామీ

మొదటిపేజీ తరువాయి..
వరదల వలన తీవ్రంగా నష్టపోయిన గురుదాస్‌పూర్ జిల్లాలో పర్యటించిన అనంతరం బండి సంజయ్ ఈ విషయమై 'ఎక్స్' వేదికగా స్పందించారు. నాంగ్లీతో పాటు సమీపంలోని సరిహద్దు గ్రామాల ప్రజలను కలుసుకుని, రైతులను పరామర్శించినట్లు తెలిపారు. "కేంద్ర ప్రభుత్వం నుంచి మీరు వచ్చారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎవరూ మమ్మల్ని పరామర్శించడానికి రాలేదు" అని స్థానిక రైతులు తనతో మొరపెట్టుకున్నారని బండి సంజయ్ వెల్లడించారు. అక్కడి రైతుల ఆవేదనలో నిజం ఉందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ సరిహద్దుల్లో పరిస్థితిని పరిశీలించామని, విధి నిర్వహణ బాధ్యతాయుతమైనది అని పేర్కొన్నారు. ప్రకృతి కోపం గురుదాస్‌పూర్‌ను దెబ్బతీసిందని బండి సంజయ్ పేర్కొన్నారు. వరదల కారణంగా ఇళ్లు దాదాపు 20 అడుగుల లోతు మునిగాయని, వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యారని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ వరదల వలన పాకిస్థాన్ పోస్టులు ధ్వంసమయ్యాయని, కానీ మన సైన్యం వరద బాధితులకు రక్షణగా నిలిచిందని కొనియాడారు. పంజాబ్ ప్రజలను కేంద్రం ఆదుకుంటుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. మోదీ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, తాను భరోసా ఇచ్చేందుకే ఇక్కడకు వచ్చానని బండి సంజయ్ అన్నారు. ఒక నెల రేషన్ బియ్యం, పప్పు, నూనె, మసాలా దినుసులతో కూడిన మోదీ రేషన్ కిట్‌లను కేంద్ర సహాయ మంత్రి బాధితులకు అందజేశారు. ఇది కేవలం సామగ్రి కాదని, నరేంద్ర మోదీ సందేశాన్ని ఇలా తీసుకు వచ్చానని పేర్కొన్నారు. "నేను పంజాబ్ ప్రజలను మరిచిపోలేదు" అని మోదీ ఇచ్చిన సందేశం ఇలా అందించానని అన్నారు. ఇక్కడకు తాను మంత్రిగా రాలేదని, సోదరుడిగా వచ్చానని బాధితులతో బండి సంజయ్ అన్నారు. పంజాబ్ రైతుకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పంజాబ్ వరదల నేపథ్యంలో కేంద్రం రూ. 16,000 కోట్ల నిధులను విడుదల చేసిందని, రాష్ట్రం వద్ద రూ. 12,000 కోట్ల ఎస్డీఆర్ఎఫ్ నిధులు ఉన్నాయని గుర్తు చేశారు. ఇళ్లు కోల్పోయిన వారికి పీఎం ఆవాస్ యోజన పథకం కింద ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. పంజాబ్, ఢిల్లీ ప్రజలకు ఒకటి చెబుతున్నాను, మోదీ, అమిత్ షా మీకు అండగా ఉన్నారని ఆయన భరోసా ఇచ్చారు.

# నా మాట తప్పయితే రాజకీయ సన్యాసం తీసుకుంటా - ఈటల రాజేందర్

మొదటిపేజీ తరువాయి..
విమర్శించారు. కేసీఆర్ హయాంలో సర్వేలు చేసి, కమిషన్లు వేసినా చిత్తశుద్ధి లేకపోవడం వల్లే బీసీలకు న్యాయం జరగలేదని అన్నారు. "తమిళనాడులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు సమగ్ర సర్వే జరిపి, ఆ నివేదికను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చడం వల్లే అక్కడ రిజర్వేషన్లు పక్కాగా అమలవుతున్నాయి. తెలంగాణలో కూడా అదే విధానాన్ని పాటించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారని, ఆయన కేబినెట్‌లో 27 మంది ఓబీసీ మంత్రులు ఉన్నారని ఈటల గుర్తుచేశారు. మాదిగ రిజర్వేషన్ల విషయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత కూడా బీజేపీ ప్రభుత్వానిదేనని తెలిపారు. "బీసీలు యాచించే స్థాయిలో లేరు,



శాసించే స్థాయికి ఎదగాలి. ప్రాంతీయ పార్టీలతో ఆ కుటుంబాలకే అధికారం దక్కుతుంది తప్ప బీసీలకు మేలు జరగదు" అని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

# పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది : రాజ్‌నాథ్ సింగ్




మొదటిపేజీ తరువాయి.. పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణి పరిధిలోనే ఉ ందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ట్రైలర్ మాత్రమేనని ఆయన హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అక్కడ తొలి విడత బ్రహ్మోస్ క్షిపణులు ఉత్పత్తి పూర్తయింది. వాటిని కేంద్ర ప్రభుత్వం సైన్యానికి అప్పగించింది. ఉత్తర ప్రదేశ్ రక్షణ పరిశ్రమ కారిడార్‌కు ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణి సామర్థ్యాల నుంచి పాకిస్థాన్ తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగడితే ఊహించని రీతిలో ప్రతిస్పందన ఉ ంటుందని స్పష్టం చేశారు.

# నివాళులు అర్పించిన రాణా



నర్సంపేట అక్టోబర్ 18 తరంగాలు: నర్సంపేట పట్టణానికి చెందిన వనపర్తి కళ్యాణ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి శనివారం కళ్యాణ్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పల్లకొండ శ్రీను ఎస్టీ మోర్చా జిల్లా నాయకులు బానోతు రమేష్ చిలువేరు అన్వేష్ కుసుమ భవాని శంకర్ తో పాటు తదితరులు ఉన్నారు.

# బీసీ బంద్ విజయవంతం

- తెలంగాణ బీసీ జేఏసీ పిలుపుమేరకు బంద్ లో పాల్గొన్న కలకొండ చింతపల్లి వెంకటయ్య గౌడ్





కల్వకుర్తి.అక్టోబర్ 18 తరంగాలు ప్రతినిధి : మాడుగుల మండల కేంద్రం లోని కలకొండ గ్రామంలో చింతపల్లి వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో బీసీ బందును విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా చింతపల్లి వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ బంద్ న్యాయమైనదిఏళ్ల తరబడి చూస్తున్న ఆకాంక్ష నెరవేర్చుకునే సమయం ఆసన్నమైంది.మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసింది.బిల్లులను గవర్నర్ దగ్గరికి పంపితే కేంద్రం అడ్డుకుంటుంది.జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్తేన్యాయపరంగా చిక్కులువ-స్తున్నాయి.న్యాయమైన కోరిక ఉత్పన్నమైనప్పుడు అధికారంలో ఉన్నా మద్దతు పలకాలి. అందుకే మద్దతిస్తున్నాం ఇది రాహుల్ గాంధీ భుజాన వేసుకున్న అంశంసంపూర్ణ మద్దతిస్తూ బంద్ లోపాల్గొంటున్నాం. కేంద్రం వద్ద ఇది పెండింగ్ లో ఉందని ప్రజలకు తెలుసుఈ బంద్ వల్ల ప్రధానికి కనువిప్పు కలుగుతుంది.బీజేపీ, టిఆర్ఎస్ నాయకులను కోరుతున్నా రాజకీయాలు ఎన్నికల వరకేపార్టీలకు అతీతంగా ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్దాం అని కోరుతున్నాఈ అంశంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉంది. ఇందులో ఎలాంటి అపోహలు లేవు.రిజర్వేషన్ సాధించే వరకు మేము పోరాడుతాం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బచ్చమోని మల్లేష్ యాదవ్, సుమన్ గౌడ్. మల్లేష్ గౌడ్. వెంకట యాదవ్. కర్ణాకర్. అంబోజు జంగయ్య. నాగిళ్ల తానేష్. బూరెల శేఖర్. పూన్న సతీష్. నాగేష్. గుండాల వెంకటయ్య. డోకి సాయిలు. యాదయ్య. సత్యనారి. శీను. నాగేష్. చంద్రయ్య. పులి సైదులు. శ్రీశైలం. గోరట్ల శ్రీశైలం. ఆమీన్. రజా నాయక్. లక్ష్మణ్ నాయక్ ఉడతల వెంకటయ్య. అంజి. మీసేవ విష్ణు. కలకొండ గ్రామవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కూనూర్ పాఠశాలలో మోటివేషనల్ ప్రోగ్రామ్

జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 18,(తరంగాలు) : కూనూర్ పాఠశాలలో విద్యార్థులకు మోటివేషనల్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంచిగా చదువుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని చెప్పారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తరువాయి ఆపర్చునిటీస్ ఎలా ఉంటాయో అవగాహన కల్పించారు. ఈ పాఠశాలలోనే చదువుకుని ఈ స్థాయికి చేరుకోవటం వెనుక ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోటివేటర్స్ గా దివ్య రాజశేఖర్ అనే పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వాజ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.






# నర్సంపేటలో బిసి బంద్ విజయవంతం

- బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బిజెపి లు
- బీ ఆర్ ఎస్ నాయకుల మండిపాటు





నర్సంపేట అక్టోబర్ 18 తరంగాలు: బీసీలకు రాజకీయ విద్య ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శనివారం నిర్వహించిన బీసీ బందు కార్యక్రమం విజయవంతమైంది నర్సంపేట నియోజకవర్గం లోని ఆయా మండలాల పరిధిలో బి ఆర్ ఎస్ నాయకులు బంద్ కార్యక్రమంలో పాల్గొని వ్యాపార సముదాయాలు విద్యాసంస్థలు ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. నర్సంపేట మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ అధ్యక్షతన బంద్ కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలు అయినా కాంగ్రెస్ బిజెపి బంధు కార్యక్రమంలో పాల్గొనడం సిగ్గుచేటని వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్న ఈ రెండు పార్టీలు రాజీనామా చేయాలన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాజకీయ విద్య ఉద్యోగాలలో అవకాశం కల్పిస్తామని వారి మేనిఫెస్టోలో పొందుపరిచి వాటిని అమలు చేయడానికి చిత్తశుద్ధి లేకుండా బీసీల పైన కపట ప్రేమను చూపిస్తున్నాయని విమర్శించారు కోర్టులలో చెల్లని రాజ్యాంగ విరుద్ధమైన జీవోలను ఆర్డినెన్సును బిల్లులను తీసుకువచ్చి బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది అన్నారు. డెడికేషన్ కమిషన్ ద్వారా చేయాల్సిన కులగనలను ఆశాస్త్రీయంగా రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వం ద్వారా చేపట్టి దానిని పబ్లిక్ డోమైన్ లో పెట్టకుండా కాలయాపన చేసి బీసీలకు రిజర్వేషన్లను అందకుండా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందన్నారు అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన బిల్లులను ఆర్డినెన్సును గవర్నర్ మరియు రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉండగానే కుట్రపూరితంగా జీవో నెంబర్ 9 ని తీసుకువచ్చి రిజర్వేషన్ ప్రక్రియకు ఆటంకం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం హడావుడిగా రిజర్వేషన్ ప్రక్రియను చేసి బీసీల ఆత్మస్థైర్యాన్ని ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని కేంద్రంలో గత 70 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ పార్టీలు పార్లమెంటులో చట్టం చేయకుండా తొమ్మిదవ షెడ్యూల్లో బీసీల రిజర్వేషన్ అంశాన్ని చేర్చకుండా రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్లను కల్పించకుండా అడ్డుకున్నది కాంగ్రెస్ బిజెపి లేనన్నారు అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్లకు మద్దతు తెలిపి గవర్నర్ వద్ద రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్న ఆర్డినెన్స్ బిల్లులను క్లియర్ చేయకుండా రిజర్వేషన్లను అడ్డుకోవడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న మరో పార్టీ బిజెపి అన్నారు. రాజకీయ విద్య ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లభించే వరకు బి ఆర్ ఎస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలంగాణ బీసీ సమాజం రిజర్వేషన్ల కోసం చేస్తున్న పోరాటంలో కాంగ్రెస్ బిజెపి రెండు జాతీయ పార్టీలకు పాల్గొనే అర్హత కూడా లేదన్నారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ల పైన చిత్తశుద్ధి లేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన బీసీలు తిరుగుబాటు చేయాలని ఈ రెండు ప్రభుత్వాల మెడలు వంచితేనే బీసీలు 42 శాతం రిజర్వేషన్లను సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రెండు కూడా పార్లమెంటులో బీసీల కోసం చట్టం తీసుకు వచ్చి రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ నాయకులు రూరల్ పార్టీ నాయకులు క్లస్టర్ బాధ్యులు మాజీ కౌన్సిలర్లు మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి సర్పంచులు వార్డుల అధ్యక్షులు పట్టణ పార్టీ ముఖ్య నాయకులు రూరల్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు అనుబంధ సంఘాల బాధ్యులు యూత్ నాయకులు మహిళ నాయకులు విద్యార్థి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నల్లబెల్లి లో జరిగిన బీసీ బందు కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అధ్యక్షతన బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మురళీధర్, నల్లబెల్లి మాజీ సర్పంచ్ నాన బోయిన రాజారాం యాదవ్ మండల పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు ఆయా అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామంలో జరిగిన బిసి బంద్ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి మోటూరి రవి మండల నాయకులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఖానాపురం మండలంలో జరిగిన బీసీ బంద్ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకట నర్సయ్య మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కోరే సుధాకర్ తో పాటు ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా ప్రధాన లక్ష్యం




జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 18,(తరంగాలు): హన్మకొండలోని ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో సీఎండీ వరుణ్ రెడ్డిని శనివారం ఆయన కలిసి వివిధ వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో తరచుగా విద్యుత్ ఒత్తిడి తగ్గిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి కొత్త ఆపరేషన్ విభాగాలు, సబ్‌స్టేషన్ల మంజూరు అత్యవసరమని కోరారు. కొత్త ఆపరేషన్ విభాగాల ఏర్పాటుకు ప్రతిపాదనజనగాం జిల్లాలోని జాఫర్‌గఢ్, లింగాల ఘన్‌పూర్, చిల్పూర్ మండలాల్లో ఒక్క ఆపరేషన్ విభాగం మాత్రమే ఉండడం వల్ల సేవలు సమయానికి అందడం లేదని ఎమ్మెల్యే తెలిపారు. అందుకే కొత్త విభాగాల మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. కునూర్ ప్రధాన కేంద్రంగా కొత్త ఆపరేషన్ విభాగం (జాఫర్‌గఢ్ విభజన), మల్కాపూర్ ప్రధాన కేంద్రంగా కొత్త ఆపరేషన్ విభాగం (రాజవరం విభజన), వాడిచెర్ల ప్రధాన కేంద్రంగా కొత్త ఆపరేషన్ విభాగం (లింగాల ఘన్‌పూర్ విభజన)జాఫర్‌గఢ్‌లో 132/33%ఖఎ% సబ్‌స్టేషన్ ప్రతిపాదన జాఫర్‌గఢ్ మండలంలో 7 సబ్‌స్టేషన్లు ఉన్నప్పటికీ, లోడ్లు వేగంగా పెరుగుతున్నందున కొత్త 132/33కేవీ సబ్‌స్టేషన్ అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయం, పారిశ్రామిక మరియు గృహ లోడ్లు రోజురోజుకూ పెరుగుతున్నాయన్నారు. కొత్త సబ్‌స్టేషన్ ఏర్పడితే విద్యుత్ సరఫరా నాణ్యత పెరుగుతుంది, లో వోల్టేజ్ సమస్యలు తీరుతాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వివరించారు. కొత్త 33/11కేవీ సబ్‌స్టేషన్ల మంజూరుకు విజ్ఞప్తి స్టేషన్ ఘనపూర్ మండలంలోని నారాయణపూర్, చిల్పూర్ మండలంలోని నష్కల్, పల్లగుట్ట గ్రామాల్లో తక్కువ వోల్టేజ్ సమస్యలు తీవ్రమయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు మోటార్లు కాలిపోవడం, పంటలకు నీటి సరఫరా అంతరాయమవడం వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో నారాయణపూర్, నష్కల్, పల్లగుట్ట గ్రామాల్లో 33/11కేవీ సబ్‌స్టేషన్ల మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, రైతులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తే లో వోల్టేజ్ సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయి అన్నారు.ఎమ్మెల్యే విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన ఎన్పీడిసిఎల్ సీఎండి వరుణ్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించి, నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కి హామీ ఇచ్చారు.

# బీసీలకు బిజెపి ద్రోహం చేస్తుంది

- ❖ కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం
- ❖ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జువారి రమేష్,
- ❖ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య





జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 18, (తరంగాలు) : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ద్రోహం చేస్తున్న బిజెపి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు భూస్థాపితం చేయాలని బిజెపి ఎంపీ,ఎమ్మెల్యేలను నాయకులను అడుగడుగునా నిలదీయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జువారి.రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు. శనివారం రోజున బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బందుకుమద్దతుగా మండల కేంద్రంలోబందు చేయిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరంఅంబెడ్కర్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది అనంతరం నిర్వహించిన సభకు సిపిఐ మండల సహాయకార్యదర్శి పెండ్యాల సమ్మయ్య సిపిఎం మండలకార్యదర్శి గుండెబోయినా రాజు అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా జువారి రమేష్,రాపర్తి సోమయ్య కాంగ్రెస్ బీర్ఎస్ పార్టీల నాయకులు మంచాల ఎల్లయ్య అన్నెబొయినా భిక్షపతి రాజులుమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆకాంక్ష మేరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యా ఉద్యోగం స్థానిక సంస్థల్లో బీసీలకు 42% ఇవ్వడానికి శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే కేంద్రంలో అధికారంలో బిజెపి బిల్లును ఆమోదించకుండా తెలంగాణ ప్రజలను బీసీలను మోసం చేస్తుంది. మోసం చేస్తున్న బిజెపి తెలంగాణ రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్ల అనుకూలమని దొంగ నాటకాలు ఆడుతూ నటిస్తూ బీసీలను మోసం చేస్తుంది బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నబిజెపి మంత్రులు గాని,ఎంపీలు గాని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడం కోసం ప్రయత్నం చేయడం లేదన్నారు. రాజ్యాంగబద్ధంగా ఉన్న గవర్నర్ ఆర్డినెన్స్ అమలు చేయకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణ లో బీసీల రిజర్వేషన్ బిల్లును బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేసి బీసీలకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, కుల్లా మోహన్ రావు,శ్రీధర్, సీపీఐమండల నాయకులు ఎండీ యాకుబ్ పాషా, మంద బుచ్చయ్య, గాడుదుల రమేష్, సాయులు, ఎండీ జాఫర్,రాయపురం భిక్షపతి, సమ్మయ్య,సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఎండీ శభనా,శంషోద్దిన్, రవి,మరియూ,బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళ్లులు అర్పించిన - రాణా ప్రతాప్ రెడ్డి





తరంగాలు అక్టోబర్ 18 నర్సంపేట నర్సంపేట పట్టణానికి చెందిన వనపర్తి కళ్యాణ్ అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకుని కళ్యాణ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. వారి వెంట బి. జే. వై. ఎం. జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బి.జే.వై.ఎం. జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను, ఎస్టి మోర్చా జిల్లా నాయకులు బానోత్ రమేష్, చిలువేరు అన్వేష్, కుసుమ భవాని శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ రోజు కూడా పస్తులేనా?

- ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా



వరంగల్ ప్రతినిధి,అక్టోబర్ 18, తరంగాలు : జాతీయ ఆరోగ్య మిషన్ కింద పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సెప్టెంబర్ నెల వేతనం రాకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిసారీ జీతాల కోసం ఎదురుచూడాల్సి వస్తోందని, పండుగలు వచ్చినా పస్తులుండే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన చెందుతున్నారు.సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల్లో సుమారు 17,541 మందికి పైగా ఎన్.హెచ్.ఎం. ఉద్యోగులు పనిచేస్తున్నారు. రెగ్యులర్ ఉద్యోగులకు మాత్రం ప్రతి నెలా 1వ తేదీన జీతాలు ప్రభుత్వం చెల్లిస్తుంది ..ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం ఎందుకు సమయానికి చెల్లించడం లేదని ఉద్యోగులందరూ వాపోతున్నారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక నిధులు విడుదల చేయాలని మీడియా ద్వారా సమావేశంలో తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర లో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ... సెప్టెంబర్ 2025 జీతం విడుదల కాలేదని వేతనాము ఒక వారం రోజుల్లో సెప్టెంబర్ వేతనం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేస్తామని మీడియా ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**- రైతుతో మాట్లాడి మక్కలను పరిశీలించి దిగుబడి, మార్కెట్ ధరలు, అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**





వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 18,తరంగాలు : హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని కక్కిరాలపల్లి గ్రామంలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడిన ఎమ్మెల్యే, “స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడం సమాజ అభివృద్ధికి దారితీస్తుంది” అని పేర్కొన్నారు. అలాగే శిక్షణార్థుల కోసం 10 కుట్టు మిషన్లు స్వయంగా ఉచితంగా అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.నిర్వాహకులు ఎమ్మెల్యే నాగరాజుకు తమ కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా మార్గమధ్యంలో వెళ్తుండగా ఒక రైతు మక్కలు ఆరబోసిన దృశ్యం గమనించిన ఎమ్మెల్యే నాగరాజు, అక్కడికి వెళ్లి రైతుతో మాట్లాడి మక్కలను పరిశీలించి దిగుబడి, మార్కెట్ ధరలు, వ్యవసాయ సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని, అవసరమైన సహాయం అందిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఫైండ్ల సంపత్, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, మార్నేని వెంకటేశ్వరరావు, రావుల రవి, గద్దర్ సుమన్, మహేందర్, మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్, మధు, ఎడ్ల జగన్, ఐనవోలు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కట్కూరి సునీల్, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెల్లని జీవోలతో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్





నర్సంపేట అక్టోబర్ 18 తరంగాలు: చెల్లని జీవోను తీసుకువచ్చి తెలంగాణ బీసీలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని బి ఆర్ ఎస్ వి డివిజన్ కన్వీనర్ సదిరం వినయ్, పట్టణ అధ్యక్షుడు దేవోజు హేమంత్, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిద్దు లు ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుతూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సందర్భంగా శనివారం విద్యాసంస్థలు బంద్ చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే విధించడంతో చల్లని జీవోను తీసుకువచ్చి బీసీలపై కపట ప్రేమను కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని ఆరోపించారు ఇప్పటికైనా పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు రాష్ట్రంలో కాంగ్రెస్ కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నప్పటికీ బీసీల తరఫున పార్లమెంటులో కొట్లాడి రిజర్వేషన్లు తీసుకురావాలి కానీ బంద్ కార్యక్రమంలో పాల్గొనడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ సోనియా గాంధీ ప్రియాంక గాంధీ తెలంగాణ బీసీలకు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మాట ఇచ్చి తప్పారని తెలంగాణ ప్రజలు రానున్న రోజుల్లో కాంగ్రెస్ బిజెపిలకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు నవదీప్ భార్గవ్ నిమ్మల రాకేష్ కళ్యాణ్ సందీప్ రాజుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసముద్రం బీసీ బంద్ విజయవంతం










కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్. 18, తరంగాలు : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు స్టేకు నిరసనగా బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు శనివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బంద్ లో భాగంగా కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంతో పాటు మండలంలో నిర్వహించిన బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం ,ఎంసీపీఐ యు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ,సిపిఐ, టీడీపీ , ఎంఎల్ మాస్ లైన్ ప్రజా బంధాల ఆధ్వర్యంలో ఆయా పార్టీల జెండాలను చేబూని వేరువేరుగా బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు, జిల్లా ఆర్టిఏ సభ్యులు రావుల మురళి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, బండారు వెంకన్న, మహమ్మద్ అయూబ్ ఖాన్, షేక్ ముజ్జు, పోకల శ్రీనివాస్, నవాజ్ అహ్మద్, వెలిశాల కమల్, మహమ్మద్ తాజుద్దీన్, సుందర్ వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం దుర్గేష్, మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, సీనియర్ నాయకులు మోడెం రవీందర్ గౌడ్, శతకోటి నరేష్ యాదవ్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, బిర్రు వెంకన్న, కూన భద్రాద్రి, గుణగంటి అశోక్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పునూతల రమేష్, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి, జిల్లా నాయకులు రామడుగు వెంకటాచారి, మండల సీనియర్ నాయకులు గాంతి వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి, బోనగిరి ఉపేందర్, సింగంశెట్టి మధుకర్, టీడీపీ మండల అధ్యక్షులు ఎసబోయిన ఎల్లయ్య, సిపిఐ నాయకులు చొప్పరి శేఖర్, కౌటం ఉపేందర్, నలమాస వీరస్వామి, ఎర్రోజు కరుణాకర్, దాసరి సాయిలు, కన్నెబోయిన బిక్షపతి, సిపిఎం నాయకులు గొడిశాల వెంకన్న, బొబ్బల యాకూబ్ రెడ్డి, చాగంటి కిషన్, జల్లే జయరాజ్, సోమారపు ఎల్లయ్య, నీరుటి జలంధర్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్, బట్టు నాగేశ్వరరావు,కొట్టం అంజయ్య, ఎంసీపీఐయు జిల్లా నాయకులు కంచ వెంకన్న, బొల్లోజు రామ్మోహన చారి, మాచర్ల వెంకన్న, ఆవుల కట్టయ్య, జానకి రాముడు తోపాటు ఆయా పార్టీల, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ పై రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి



వర్ధన్నపేట, అక్టోబర్ 18,తరంగాలు : బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి కొనసాగిస్తుందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీసీ బిల్లు కోసం చేపట్టిన బంధు కార్యక్రమానికి వర్ధన్నపేట బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపి బందులో పాల్గొనడం జరిగింది. వ్యాపార సంస్థలు, పాఠశాలలు, వాహనదారులు, స్వచ్ఛందంగా బందులో పాల్గొని సంఘీభావం తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జి చింతల యాదగిరి,మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్,మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, వైస్ ఎంపీపీ చోప్పరి సోమయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి,మాజీ సర్పంచ్ పెంచాలా.కుమారస్వామి, మాజీ దేవ-స్థానం చైర్మన్ సిల్వర్ కుమార, సీనియర్ నాయకులు తుమ్మల.యాకయ్యా, ఎంపీటీసీ గోదిషల.శ్రీనివాస్,మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, పూజారి రఘు, బాణోతు శ్రీను, అంబటి యెల్లాస్వామి, కన్నర్ల రవీందర్,ఎండి రవీం, పానుగోటి. చందర్ రావు,గజ్జెల.నవీన్, మన్నూరు సోము,భూక్య రామన్న,పిట్టల రాజు,మైస వీరేందర్, తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది







జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 18, (తరంగాలు) : బీసీ బిల్లులు ఆమోదింపజేసి, బీజేపీ నేతలు తమ చిత్తశుద్ధి చాటుకోవాలి స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జఫర్గడ్ మండల కేంద్రంలో నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొన్న స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఈ సందర్భంగా మంచాల ఎల్లయ్య మాట్లాడుతూబీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు.బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అన్నివిధాలుగాపోరాడుతాం.రాజకీయాలు ఎన్నికల వరకే రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది.రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు.బీసీ బంద్ తో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి. భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ గారు దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన జరగాలనే అంశాన్ని స్పష్టంగా ప్రస్తావించడం జరిగింది.ఆ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టింది. స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ కల్పించేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు చేసింది. ఇది బీసీ రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ యొక్క నిజమైన చిత్తశుద్ధికి నిదర్శనం.ఈ కార్యక్రమంలో బిక్షపతి మోహన్ రావు యాకయ్య,రాజు, ఇల్లందల బాబు, శ్రీధర్, కుమార్, మొగిలి, అనిల్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం,వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలకేంద్రంలో బంద్ సక్సెస్..

- ❖ ఒకరిపై ఒకరు దూషణలతో రచ్చరచ్చైన బీసీ బంద్.
- ❖ బీసీ రిజర్వేషన్ల పెంపుపై మాట్లాడే అర్హత కాంగ్రెస్, బీజేపీలకు లేదు - బీఆర్ఎస్
- ❖ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు - బీజేపీ
- ❖ బీజేపీ బీసీలను విస్మరిస్తుంది.. - కాంగ్రెస్





పాలేరు ఆర్సీ, 18 అక్టోబర్ ( తరంగాలు) : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై అన్నిరాజకీయ పార్టీలు తెలంగాణ బంద్ కు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో శనివారం కూసుమంచి మండలకేంద్రంలో చిత్రవిచిత్రాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బంద్ కు సంపూర్ణ మద్ధతు తెలిపిన నేపథ్యంలో ఆ పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు వేముల వీరయ్య నాయకత్వంలో బంద్ లో పాల్గొన్నారు. బీజేపీ నాయకులు, తెలంగాణ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని ఆరోపిస్తూ ఆపార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా వారూ బంద్ లో పాల్గొన్నారు. తాము రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే బీజేపీ అడ్డుపడుతుందని, అందుకే స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడ్డాయని, బీసీ సమాజం గమనించాలని తమ ప్రభుత్వం బీసీ పక్షాన పోరాడుతుంటే..బీజేపీ అడ్డుతగులుతుందని అధికార కాంగ్రెస్ కూడా బీసీల బంద్ కు పిలుపు ఇవ్వడం..ఇక వామపక్షాలు తాము బీసీ రిజర్వేషన్ కోసం బీసీల పక్షాన పోరాడుతామని మద్దతు తెలిపి సీపీఐ, సీపీఎం, ఎంఎల్ న్యూడెమోక్రసీ, మాస్ లైన్, తెలుగుదేశం, ఎంఆర్పీఎస్, బీసీ ప్రజాసంఘాలు, తదితర పార్టీలు సంఘాలు బంద్ కు మద్దతు ఇచ్చి మండలకేంద్రంలో సంపూర్ణంగా మండలకేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, ఏపీవో, ఏపీఎం కార్యాలయాలు, వ్యాపార సముదాయాలు, పాఠశాలలు, బ్యాంకులు, రవాణాసంబంధితసేవలు, అన్నీ బంద్ చేయించారు. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ లకు బీసీల పట్ల చిత్తశుద్ధిలేదన్నారు. ఉంటే బీసీలకు జనాభా వాటా ప్రకారం రాజకీయ లబ్ధి జరిగేదని అన్నారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల కపటప్రేమ చూపిస్తుందని దుయ్యబట్టారు. ఇక అధికార కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీజేపీ కావాలనే బీసీ రిజర్వేషన్లను తొక్కిపడుతుందని, చిత్తశుద్ధి ఉంటే గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న ఆర్డినెన్స్ ఆమోదింప చేయాలని అన్నారు. వామపక్షాల నాయకులు మాట్లాడుతూ భూర్జువా పార్టీలతో బీసీలకు న్యాయం జరగదని, అది ఒక్క కార్మిక, కర్షక పక్షపాత పార్టీలైన వామపక్షాలతోనే అది సాధ్యమన్నారు. ఇలా ఒకే కార్యక్రమంలో అన్నిపార్టీలనాయకులు ఒకరినొకరు నిందించుకోవడం చర్చ-నీయాంశం అయింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల వీరయ్య, మహమ్మద్ ఆసిఫ్ పాషా, బీజేపీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, సీపీఐఎం మండల కార్యదర్శి తోటకూరి రాజు, మల్లెల సన్మతారావు, ఎడవెల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, బజ్జూరి వెంకటరామిరెడ్డి, ఐ వెంకన్న( న్యూ డెమోక్రసీ), శీలం రామకృష్ణ (బీసీ సంఘం) బారి మల్సూరు (యాదవ సంఘం), ఆజాద్(మాస్ లైన్), నలగాటి రామనాథం(టీడీపీ) కొక్కిరేణి వెంకన్న, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు చెరుకుపల్లి వీరయ్య, మాతంగి రామస్వామి, బీఆర్ఎస్ నాయకులు మల్లిడి వెంకటేశ్వరరావు, బానోత్ కిషన్ నాయక్, బానోతు భిక్షం నాయక్, కొమ్ము వెంకటేశ్వర్లు, నలగాటి నాగేశ్వరరావు, గోపే రాము, వడిత్య బాలకృష్ణ, టీడీపీ నాయకులు గోవింద ఎల్లయ్య, వద్యా సైదులు, సైదుబాబు, షేక్ అల్లి, చారి, మాస్ లైన్ నాయకులు చేపల సత్యనారాయణ, రేపాకుల శివలింగం, బీసీ నాయకులు దాసరి వెంకన్న, కట్ల నాగేశ్వరావు, మక్కపల్లి రామకృష్ణ, ఐఎఫ్టియు కార్మిక వర్గ నాయకులు గోపె రవి, కనకం గోపాల్, భానోత్ లింగ, సైదులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాలు ఇచ్చిన బందుకు మద్దతుగా సిపిఐ సిపిఎం ర్యాలీ





జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 18,(తరంగాలు) : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ద్రోహం చేస్తున్న బిజెపి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు భూస్థాపితం చేయాలని బిజెపి ఎంపీ ఎమ్మెల్యేలను నాయకులను అడుగడుగునా నిలదీయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జువారి.రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు. శనివారం రోజున బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బందుకుమద్దతుగా మండల కేంద్రంలోబందు చేయిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరంఅంబెడ్కర్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది అనంతరం నిర్వహించిన సభకు సిపిఐ మండల సహాయకార్యదర్శి పెండ్యాల సమ్మయ్య, సిపిఎం మండలకార్యదర్శి గుండెబోయినా రాజు,అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా జువారి రమేష్,రాపర్తి సోమయ్య కాంగ్రెస్ బీర్ఎస్ పార్టీల నాయకులు మంచాల ఎల్లయ్య అన్నెబొయినా భిక్షపతి రాజులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆకాంక్ష మేరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యా ఉద్యోగం స్థానిక సంస్థల్లో బీసీలకు 42% ఇవ్వడానికి శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే కేంద్రంలో అధికారంలో బిజెపి బిల్లును ఆమోదించకుండా తెలంగాణ ప్రజలను బీసీలను మోసం చేస్తుంది. మోసం చేస్తున్న బిజెపి తెలంగాణ రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్లు అనుకూలమని దొంగ నాటకాలు ఆడుతూ నటిస్తూ బీసీలను మోసం చేస్తుంది బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నబిజెపి మంత్రులు గాని,ఎంపీలు గాని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడం కోసం ప్రయత్నం చేయడం లేదన్నారు. రాజ్యాంగబద్ధంగా ఉన్న గవర్నర్ ఆర్డినెన్స్ అమలు చేయకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణ లో బీసీల రిజర్వేషన్ బిల్లును బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేసి బీసీలకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ మంచాల ఎల్లయ్య,కుల్లా మోహన్ రావు, శ్రీధర్, సీపీఐమండల నాయకులు ఎండీ యాకుబ్ పాషా, మంద బుచ్చయ్య, గాడుదుల రమేష్,సాయులు, ఎండీ జాఫర్, రాయపురం భిక్షపతి, సమ్మయ్య,సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఎండీ శభనా, శంషోద్దిన్, రవి, మరియూ, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ నాయకులపై కాంగ్రెస్ గుండాల దాడులు హేయం..

- సత్తుపల్లిలో బీజేపీ నాయకులపై కాంగ్రెస్ నాయకుల దాడి
- ముమ్మాటికీ కాంగ్రెస్ బీసీ వ్యతిరేక పార్టీయే
- బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి



పాలేరు ఆర్సీ, 18 అక్టోబర్ (తరంగాలు) : కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల ముందు బీసీ ఓటర్లను ఆకట్టుకునేందుకు, బీసీ ఓట్లు దండుకునేందుకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్టీ రాష్ట్రంలోకి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా బీసీలను మోసం చేస్తూ వారిపట్ల కక్షపూరిత వైఖరిని అవలంభిస్తుంది. శనివారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో బీసీ రిజర్వేషన్ల కొరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శాంతియుతంగా జరుగుతున్న బంద్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులపై కాంగ్రెస్ గుండాలు భౌతిక దాడులు చేసి గాయ పరచడంను తీవ్రంగా ఖండిస్తున్నాం. అని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు శాంతియుతంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కొరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్ర రావు పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సూచన మేరకు బంద్ ను విజయవంతం చేస్తుంటే ఓర్వలేని కాంగ్రెస్ గుండాలు దాడులకు పాల్పడటం వారి దిగజారుడు తనాన్ని తెలియజేస్తుందన్నారు. ఇప్పటికైనా ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు తక్షణమే స్పందించి కాంగ్రెస్ పార్టీ గూండాల భౌతిక దాడులను ఖండించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడాలని కోరారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ కూడా అదే రీతిలో ప్రతి స్పందిస్తుందని హెచ్చరిక చేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ రాబోవు శాసనసభ ఎన్నికలలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు నాయకత్వంలో అత్యధిక స్థానాలను గెలిచి, 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడంతో పాటు బీసీ నాయకున్ని ముఖ్యమంత్రి చేసి రాష్ట్రంలో బీసీలను రాజ్యాధికారంలోకి తెస్తుందని తెలియజేశారు.

# బీసీ బందుకు సంపూర్ణ మద్దతు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



తరంగాలు అక్టోబర్ 18 చెన్నారావుపేట : చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు .ప్రధాన రహదారులు తిరిగి అన్ని వర్గాల నాయకులు బీసీ కుల సంఘ నాయకులు జేఏసీ నాయకులు ప్రజా సంఘ నాయకులతో కలిసి ఆందోళన చేసి. పెద్ద ఎత్తున నిరసన, నినాదాలు చేశారుమాటిచ్చిన కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ అమలు చెయాలి బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు డిమాండ్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను పూర్తిస్థాయిలో అమలు చేయాలి.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న మాట్లాడుతూ.బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాఆడుతుంది.చట్ట బద్ధత లేకుండాబిల్లునుత-యారు. చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా.కోర్టు అడ్డుకుంటుందని తెలిసి కూడా హడావుడిగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా.ఇంకా బీసీలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే ఊరుకోరు.బీసీలు 42 శాతం రిజర్వేషన్లను సాధించుకునే అంతవరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని రాజకీయ పార్టీలు బీసీలను ఓ పావుగా వాడుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అధికారంలోకి రావాలనే కుటిల బుద్ధితో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు బీసీలను మోసంచేసేందుకుప్రయత్నిస్తుందని ఆరోపించారు. 50% మించకుండా రిజర్వేషన్లను కేటాయించాలని రాజ్యాంగంలో పొందుపరిచిన ప్పటికీ. తమ ఇష్టానుసారంగా బీసీలను మరో మారు మోసం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తున్నామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం.తీరా చట్టబద్ధత లేకుండా తీర్మానాలు చేసి హడావుడిగా రిజర్వేషన్లను ప్రకటిస్తే కోర్టు అడ్డుకోకుండా ఉ ంటుందా? అని ప్రశ్నించారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిగా రాజ్యాంగ పరిధిలో ఉ ంటుందని ఆ మేరకు నిర్ణయం తీసుకోవాల్సింది పోయి ఇష్టానుసారంగా చట్టాన్ని రూపొందించారని. రిజర్వేషన్లు చెల్లవు అనే విషయం ప్రభుత్వానికి తెలిసి కూడా రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేసిందని వాపోయారు. నేటికి బీసీల ఎదుగుదలను అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ శక్తులు పనిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా బీసీలు ఉద్యమించి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఎన్నికలు ఏవైనా తమ సత్తాను చాటాలని సూచించారు. బీసీల అభ్యున్నతికి కృషి చేసిన ప్రభుత్వం ఏదో మనమే గ్రహించుకోవాలని, రానున్న రోజుల్లో బీసీలను మోసం చేసిన పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. శనివారం రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్ , బిజెపి పార్టీలు దర్నా చెయ్యడానికి అర్హత లేదు అన్ని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి లెకుండా వ్యవరిస్తుంది . రానున్న రోజుల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్. సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ. మురహరి రవి .మండల సీనియర్ నాయకులు తూటి శ్రీను. మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు. అనుముల కుమారస్వామి అమ్మ రాజేష్. ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్. మాదారపు శ్రీనివాస్. మాజీ కో ఆప్షన్ మెంబర్ రఫీ. మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్. మండల పార్టీ కార్యదర్శి సాదు నర్సింగరావు. మండల పార్టీ ప్రచార కార్యదర్శి భూక్య కిషన్. గట్ల కృష్ణయ్య. కోశాధికారి గుర్రం రవి. బాబురావు.మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్.. మాజీ సర్పంచ్లు కుండే మల్లయ్య. గుగులోతు లాలు నాయక్ , సారంగం.మాజీ ఎంపిటిసి సాయిలు. మండల నాయకులు ములుక సాంబయ్య కవి. బోడ రవి నాయక్ .కందగట్లసాంబయ్య. నర్మెట్టసాంబయ్య. మెడబోయిన కుమారస్వామి. ఊడుగుల. సాంబయ్య. భూక్య శ్రీను. మూడు రమేష్.మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్. పవన్,బుర్ర సుదర్శన్ గౌడ్. రామ్ పటేల్.కోర్ర మోహన్..మండల మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచులు. మాజీ ఎంపీటీసీలు. మండలనాయకులు. కార్యకర్తలు. బీసీ కుల సంఘల నాయకులు.అన్ని వర్గాల నాయకులు ,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బీసీ రాష్ట్ర బంధు కు మద్దతుగా ధర్నా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

- బీసీల 42% రిజర్వేషన్ పై బీజేపీ బిఆర్ ఎస్ పార్టీ ల కుట్ర
- సిద్దన రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



తరంగాలు అక్టోబర్ 18 చెన్నారావుపేట : రాష్ట్రంలోని బీసీ వర్గాల ప్రజలను మోసం చేయడంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ లు కుట్రలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అన్నారు.. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అద్యక్షుడు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో నెక్కొండ-నర్సంపేట ప్రధాన రహదారి పైన బీసీలపై బీజేపీ ప్రభుత్వ నిరంకుష ప్రవర్తనను నిరసిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలుపరిచేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బీసీ బంద్ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు చేరుకొని బందులో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉన్నది కాంగ్రెస్ పార్టీకి మాత్రమేనని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అధినేత మా నాయకుడు రాహుల్ గాంధి అని అన్నారు..కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లును 42 శాతం ఇస్తూ జీవో ఇచ్చి గవర్నర్ వద్దకు పంపిస్తే ఆమోదించకుండా అడ్డుకొని కాలయాపన చేస్తూ బీసీలను మోసం చేస్తూ బీసీ పట్ల సవితి తల్లి ప్రేమ కురిపిస్తూ మభ్య పెడుతున్నారని ఎద్దేవా చేశారు..... బీసీ ల పట్ల బిజెపి కి చిత్త శుద్ధి ఉంటే రాష్ట్రప్రతి వద్ద పెండింగులో ఉన్న బిల్లుని పాస్ చేయించాలని బిజెపి నేతలకు సవాల్ విసిరారు..బిజెపి బిఆర్ఎస్ పార్టీలు దొందు దొందే నని అన్నారు..బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించిన ఘనత కేసీఆర్ కె దక్కిందని గుర్తు చేసారు..బలహీన వర్గాల అభి వృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాద్యం అవుతుందని బీసీ ల పట్ల చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకే ఉందని మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కమిటీ నాయకులు మాజీ ఎంపీపీ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు యువజన కాంగ్రెస్ మహిళ కాంగ్రెస్ బీసీ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ట్రస్మా జోన్ అధ్యక్షులుగా జోగు డాంగయ్య



ట్రస్మా జోన్ అధ్యక్షులుగా జోగు డాంగయ్య



ట్రస్మా జోన్ కోశాధికారిగా చిన్నాల కట్టయ్య



ట్రస్మా జోన్ కరస్పాండెంట్ మేకల యాకయ్య

కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 18, తరంగాలు : తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్( ట్రస్మా) కేసముద్రం జోన్ (కేసముద్రం, ఇనుగుర్తి, గూడూరు మండలాలు) అధ్యక్షులుగా లాల్ బహుదూర్ స్కూల్, ఉప్పరపల్లి కరస్పాండెంట్ జోగుడాంగయ్య ఎంపికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర యాకాంతం గౌడ్,తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన జోన్ జనరల్ బాడీ సమావేశంలో ఈ ఎన్నికలు జరిగినట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా ప్రతిభ స్కూల్, ఇనుగుర్తి, కరస్పాండెంట్ చిన్నాలకట్టయ్య, కోశాధికారిగా, గౌతం కాన్సెప్ట్ స్కూల్, గోవిందాపురం కరస్పాండెంట్ మేకల యాకయ్యలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ కమిటీ రెండు సంవత్సరాలు పదవిలో కొనసాగుతుంద న్నారు. ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పింగిలి శ్రీనివాస్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# విద్యార్థిని ప్రసన్న వైద్యఖర్చులకు సహాయం చేసిన యువనాయకుడు గుజ్జల మహేష్



కల్వకుర్తిఅక్టోబర్ 18 తరంగాలు ప్రతినిధి : తలకొండపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని ప్రసన్న గాయపడ్డ విషయం తెలుసు కొని హాస్పిటల్ ఖర్చులకు సహాయం అంద చేసినగుజ్జల మహేష్ వెల్జాల్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినిలు సోమవారం సాయంత్రం తమ స్వగ్రామం మాదాయపల్లి వెళ్లేటప్పుడు ప్రవేట్ పాఠశాల బస్సు అతివేగంతో రావడంతో బులోరో వాహనంలో వెళ్తున్న విద్యార్థినిలు,మది గట్ల ప్రసన్న, గుల్ల గౌతమి ఇద్దరు చేతులు ఫ్యాక్చర్ అవడంతో ప్రసన్న గాంధీ హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ వెల్జాల్ మరియు మాదాయ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గాంధీ హాస్పిటల్ లో ప్రసన్నను పరామర్శించి హాస్పిటల్ ఖర్చుల కోసం 5000 రూపాయలు సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లెకిడి అంబాజీ, వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు ఎం.ఎ. అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ టీ .కృష్ణయ్య గౌడ్, మాదాయపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏ.శ్రీనివాస్ గౌడ్, మది గట్ల యాదయ్య ,చిల్కం ఆంజనే-యులు టీ భాస్కర్, ముదిగొండ అశోక్, తది తరులు పాల్గొన్నారు.

# కేసముద్రం సర్కిల్, కేసముద్రం,ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ లను సందర్శించిన జిల్లా ఎస్పీ

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 18, తరంగాలు : మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకాన్, ఐపీఎస్ శనివారం కేసముద్రం సర్కిల్,కేసముద్రం పోలీస్ స్టేషన్ ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ల ను సందర్శించారు.ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్లలో ఎస్పీ పలు విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు.సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, భౌతిక వసతులు, ప్రజలతో సంబంధాలపై ఎస్పీ సమీక్ష చేశారు. విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ,ప్రజల పట్ల మర్యాదతో వ్యవహరించాలని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు.ప్రజలను కలసి పోలీస్ సేవల పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట సువ్యవస్థ కాపాడడంలో ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్శనలో డీఎస్పీ తిరుపతిరావు, కేసముద్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కేసముద్రం ఎస్ఐ క్రాంతికిరణ్,ఇనుగుర్తు ఎస్.ఐ కరుణాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికా సదనంలో దీపావళి




మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 18, తరంగాలు: మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి ఎస్. షాలిని శనివారం స్థానిక బాలికల వసతి గృహాన్ని (బాలసేవాసదన్) మరియు బాలుర వసతి గృహంను( చిల్డ్రన్ హెూమ్) సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు సరైన సమయానికి ఆహారాన్ని అందించాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తవి సూచనలు చేశారు. పిల్లలకు అందుతున్న సౌకర్యాలను గురించి వసతిగృహ సూపరింటెండెంట్ ధనలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం న్యామూర్తి పిల్లలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా బాలికలు తాము దీపావళిపండుగ జరుపుకోవాలను కుంటున్నామనే కోరికను న్యాయమూర్తి ఎదుట వెలిబుచ్చగా స్పందించిన న్యాయమూర్తి వెంటనే తన సిబ్బంది ద్వారా బాలుర మరియు బాలికలకు వారివారి వసతి గృహాల్లో కాకర పువ్వత్తులు, భూ చక్రాలు, మతాబులను తెప్పించారు. అంతేకాకుండా న్యాయమూర్తి స్వయంగా బాలికలతో కలిసి వాటిని వెలిగించి వారితో సరదాగా కాసేపు గడిపారు. బాలికలకు స్వీట్లు చాక్లెట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ కాకరవత్తులను భూ చక్రాలను కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి ధరఖాస్తుల ఆహ్వానం

### – మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి

పాలేరు ఆర్సీ, 18అక్టోబర్ (తరంగాలు) కూసుమంచి మండలంలోని రైతులందరికీ ప్రభుత్వం నుంచి వ్యవసా-య యాంత్రీకరణ పథకంలో భాగంగా మండలానికి మాన్యువల్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్ సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని మండల ఏవో వాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. కావున ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40శాతం రాయితీ (సబ్సిడీ) మీద ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి




గల రైతులు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్కు జిరాక్స్, రైతు పాస్ పోర్ట్ ఫోటోలు(రెండు) లతో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు.

# బీసీ బంద్ విజయవంతం

పాలేరు ఆర్సీ,18(తరంగాలు) : బీసీ బంద్ కు పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రులు మా అభిమాన నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్.బీసీ సమాజం హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమం న్యాయమైనది ంవారి గళం వినిపించేందుకు, సమాన హక్కులు సాధించేందుకు ప్రతీ ఒక్కరు ఈ బంద్ ను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వెనుకబడిన వర్గాల పక్షాన నిలుస్తుంది.సమాజంలో సమానత్వం, న్యాయం కోసం మనమందరం కలసి



ఈ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభినందనలు.

# దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి

- ❖ కక్కిరాలపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే
- ❖ నూతన ధర్మకర్తల చేత ప్రమాణస్వీకారం చేయించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 18,తరంగాలు : నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మకర్తలు భక్తుల సేవలో పారదర్శకత, నిబద్ధత, నీతిని పాటిస్తూ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని కక్కిరాలపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త చేత నూతన కమిటీ సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించి, చైర్మన్‌గా నియమించే కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజు ను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ప్రమాణం స్వీకారం చేసిన చైర్మన్ పబ్బతి సత్యనారాయణ ధర్మకర్తలు రావుల బిక్షపతి, నిమ్మని వేణుగోపాల్, కంచర్ల రజిత, కట్టబోయిన కుమారస్వామి లను ఎమ్మెల్యే సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎమ్మెల్యే నాగరాజు ను శాలువాతో సత్కరించారు.

అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ

మన సంస్కృతిలో దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా, సామాజిక ఐక్యతకు ప్రతీకలు. కక్కిరాలపల్లి గ్రామ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ నిర్మాణం మరియు కొత్త కమిటీ ఏర్పాటులో చూపిన ఏకమత్యం ప్రశంసనీయమైనది. దేవాలయాలు గ్రామ అభివృద్ధికి పునాది రాళ్లుగా మారాలి. భక్తుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల మెరుగుపరచడంలో ప్రభుత్వం, ప్రజలు కలిసి ముందుకు రావాలి. మనందరం కలసి ఈ పవిత్రక్షేత్రాన్ని మరింతగా అభివృద్ధి చేసి, ప్రాంతీయ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుదాం అన్నారు. తదనంతరం ఎమ్మెల్యే ఆలయ అభివృద్ధికి అవసరమైన సూచనలు చేసి, భక్తులు మరియు గ్రామ ప్రజలతో సౌహార్దంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఫైండ్ల సంపత్, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, మార్నేని వెంకటేశ్వరరావు, రావుల రవి, గద్దర్ సుమన్, మహేందర్, మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్, మధు,ఎడ్ల జగన్, ఐనవోలు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కట్కూరి సునీల్, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లిబిసి 42 రిజర్వేషన్ల అమలు చేయాలని బిజెపి పై కదం తొక్కిన అఖిలపక్ష ల బంద్ విజయవంతం





పాలేరు ఆర్సీ, 18అక్టోబర్ (తరంగాలు) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రాస్తారోకో. బంద్ లో భాగంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తిమ్మిడి హనుమంతరావు అధ్యక్షతన జరిగిన బంద్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, కాంగ్రెస్, సిపిఎం, బిఆర్ఎస్, తెలుగుదేశం. బీఎస్పీ.పార్టీల. బీసీ సంఘాల ఆధ్వర్యంలో తిరుమలాయ-పాలెం. బచ్చోడు. బీరోలు. పిండిప్రోలు గ్రామంలోని ప్రవేట్ స్కూల్ .ప్రభుత్వ పాఠశాలలు, బ్యాంకులను భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ .అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మాజీ జడ్పీటీసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ . కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మి డి హనుమంతరావు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను. టిఆర్ఎస్ మండల నాయకులు గంట కృష్ణ. న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్. జర్నలిస్టుల సంఘం జిల్లా నాయకులు పప్పుల శ్రీనివాసరావు . బీసీ సంఘాల మండల అధ్యక్షుడు మేకల సైదులు. ఎన్నబోయిన రమేష్ లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వమే అమలు చేయాలని దీంట్లో నిర్లక్ష్యం బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉందని అన్నారు, ప్రజలను అయోమయానికి గురి చేయడానికి నేటి బంద్ లో బిజెపి పాల్గొనడం కూడా విడ్డూరంగా ఉందని అన్నారు, ఇప్పటి ఇప్పటికైనా తెలంగాణలోని ఇద్దరు కేంద్ర మంత్రులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపీలు కేంద్రంతో మాట్లాడి బీసీ రిజర్వేషన్లు సాధించాలని ఆయన వారిని డిమాండ్ చేశారు, లేకపోతే భవిష్యత్తులో జరిగే బీసీలకు 42 రిజర్వేషన్ల కోసం ఉద్యమాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఉద్యమాలన్ని చేపడతామని హెచ్చరించారు , ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్. కొలిశెలం స్వామి. ఉన్నం రాజశేఖర్. యూత్ కాంగ్రెస్ మండల నాయకులు నల్లమల్ల నిరన్ కుమార్ బీసీ సంఘం మండల అధ్యక్షులు మేకల సైదులు తురక దినేష్ తురక వేణు రేఖ రామారావు నెర్సుల వెంకటేశ్వర్లు. కొప్పుల వెంకట్రావు. ఆలేటి రంగయ్య.గుగ్గిళ్ళ అశోక్. సర్దార్. పోలే పొంగు వెంకటేశ్వర్లు. మట్టే నాగేశ్వరరావు. మైనార్టీ సంఘం నాయకులు షేక్ ఇమామ్ ఎస్ డి ఇమామ్. గోళ్ళ లింగయ్య. తాటికొండ కిరణ్. కొమ్ము వీరబాబు. పరికపల్లి శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరికి మాతృయోగం

### - లిరిపోర్టర్ కూరపాటి విజయ్ కుమార్ తల్లి మరణం పట్ల "ప్రెస్ క్లబ్ సంతాపం"



పాలేరు ఆర్సీ, 18అక్టోబర్ (తరంగాలు) తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో సీనియర్ రిపోర్టర్ కూరపాటి విజయ్ కుమార్ తల్లి కూరపాటి మరియమ్మ (లచ్చమ్మ)(89) శనివారం ఉదయం 11 గంటలకు అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆమె ఆరోగ్యం క్షీణించడంతో ఈ లోకాన్ని వీడారు. మరియమ్మ సాదాసీదా జీవన విధానం, మృదుస్వభావం, సన్మార్గబోధలతో గ్రామ ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్నారు. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే బంధుమిత్రులు, గ్రామస్థులు, మీడియా వర్గాలు ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సీనియర్ విలేఖరి విజయ్ కుమార్‌ను పరామర్శించి ఆయనకు మనోధైర్యం చెప్పి ఓదార్చారు. ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ ఆయన అండగా ఉంటుందని, ధైర్యం కోల్పోవద్దని భరోసా ఇచ్చారు. వారు కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పోలేపొంగు నాగరాజు, కార్యదర్శి పప్పుల శ్రీను, ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ, గాదరి బాబు, గోవింద వెంకట్, గోవింద సురేష్, బోడపట్ల సతీష్, పోలేపొంగు వెంకన్న, కామల్ల వీరయ్య, మెట్టు రుద్రరాజు, వై శ్రీనివాస్, కూరపాటి ఉపేందర్ ,గండమల్ల ఉపేందర్ ,వై శ్రీనివాస్ తదితరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మరియమ్మ మృతికి స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడియా వర్గాలు సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం బిసి రిజర్వేషన్ల ను వెంటనే అమలుచేయాలి


- చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నిరసన ర్యాలీ
- బిసి లను మోసం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు - మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు
- ఉద్యమాలతోనే బిసి ల 42 శాతం బిల్లు సాధ్యం -కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ
- బిసి బిడ్డలు రోడ్లపైన వంటా వార్పు కార్యక్రమానికి సిద్ధం కావాలి-గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు




మహబూబాబాద్, ప్రతినిధి,అక్టోబర్. 18, తరంగాలు : బిసి లకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బంద్ లో భాగంగా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని బాగ్ లింగంపల్లిలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ... రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించినప్పటికీ బిజెపి పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్ మాత్రం రాత్రి అనుకొని మరుసటి రోజు పార్లమెంట్ లో పెట్టి అమలు చేశారని బీసీ రిజర్వేషన్లపై ఆరు నెలలైనా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని అన్నారు.చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం.వి. రమణ మాట్లాడుతూ... బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలని, రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచాలన్నారు. శనివారం రాష్ట్ర బంద్ జయప్రదంగా జరిగిందని పాల్గొన్న వారికందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే కాలంలో బీసీ రిజర్వేషన్స్ అమలు కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిలువేరు సమ్మిగౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం లో బీసీబిడ్డలు 60 శాతం పైబడి ఉండి కూడా గత కొన్ని దశా బ్దాలుగా సామాజికంగా రాజకీయంగా, ఆర్థికంగా అన్నీ అంశాలలో అణిచివేయబడుతున్న బిసి వర్గాల ప్రజలు ఇప్పటికయినా రాజకీయ పార్టీలకు, కుల,మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పోరాడి మనమేంతో మనకంత వాటాను దక్కించుకోవాలని అన్నారు.. రేవంతన్న ప్రభుత్వం పార్టీపరంగా స్థానిక సంస్థలలో ఇచ్చే రిజర్వేషన్ లు కొంత ఉపశమనం ఐనప్పటికి %దీజ% ప్రజలకు శాశ్వత%శీ% కాదనీ,రాజకీయ పార్టీలు వేసే ఎత్తుగడల్లో మనము పావులు కావొద్దని,మనము అడిగే 42 శాతం రిజర్వేషన్ న్యాయపరమైన, రాజ్యాంగం లో పొందుపరిచబడిన విషయమని అన్నారు. 78 ఏళ్ళ స్వతంత్ర భారతం లో 60 శాతం పైబడి ఉన్న బిసి బిడ్డలు ఇంకా అరువులు జాసి అడుక్కునే పరిస్థితి రావడం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి కూడా ఒక మాయని మచ్చ అని అన్నారు..రాజ్యాధికారం తోనే దేశం లో సామాజిక, ఆర్థిక,రాజకీయ సమన్యాయం జరుగుతుందని అప్పుడే భారత రాజ్యాంగ వ్యవస్థ విలువ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆశయ్య, జిఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్, బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి రాజు నాగరాజు,మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నర్సింహ్మా,గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, సీఐటీయూ నాయకులు జి నరేష్, వివిధ రాష్ట్ర వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# బీసీల 42-శాతం రిజర్వేషన్ ను అడ్డుకుంటున్న పార్టీ ఏది....?

- బీసీల 42 శాతం రిజర్వేషన్ కు రాష్ట్ర బంద్ కు అన్ని పార్టీల సంపూర్ణ మద్దతు




వరంగల్ ప్రతినిధి , అక్టోబర్18, తరంగాలు : వరంగల్ జిల్లా లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ చేపట్టిన రాష్ట్రబంద్ సంపూర్ణంగా స్వచ్ఛందంగా జరిగింది. బీ.సీ రిజర్వేషన్ కు అనుకూలంగా నినాదాలు చేస్తూ వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగ బద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బి.ఆర్.ఎస్, బిజెపి పార్టీలు బిసిల 42 శాతం రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డుకుంటున్నారు అని అధికార కాంగ్రెస్ పార్టీ అంటూ బందు పాటిస్తూ ధర్నాలు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ కావాలని బీసీలను మోసం చేస్తుంది అని, బిజెపి సహకరించటం లేదని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బీసీ బందు కార్యక్రమంలో పాల్గొని నినాదాలు చేశారు. అధికార పార్టీ కాంగ్రెస్, బిఆర్ఎస్ కావాలని బీసీలని మోసం చేస్తున్నారని, బిజెపి పార్టీ బిసి బంద్ కార్యక్రమంలో పాల్గొని నినాదాలు చేశారు. ఎర్ర జెండా పార్టీలు బీసీల 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీనే అడ్డుకుంటుంది అని బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**అయోమయంలో ప్రజానీకం**

బీసీల 42 శాతం రిజర్వేషన్ కావాలంటూ రాష్ట్ర బందు అన్ని పార్టీల నాయకులు స్వచ్ఛందంగా నిర్వహించారు. అసలు ఈ బీసీల 42శాతం రిజర్వేషన్ ను ఏ పార్టీ అడ్డుకుంటుంది అని అయోమయ స్థితిలో ప్రజానీకం ఉన్నారు. అన్ని పార్టీలకు బీసీల మీద ప్రేమ ఉంటే ఈ 42 శాతం రిజర్వేషన్ సాధించుకోలేమా అని బీసీల ప్రజల లో అర్థం కాని ప్రశ్నగా మిగిలింది...? అసలు ఈ బీసీల 42శాతం రిజర్వేషన్ అడ్డుకుంటున్న పార్టీలు ఏవి...? బీసీ నాయకులారా ఇప్పటికైనా పార్టీల జెండాలు పక్కన పెట్టి బీసీ నినాదంతో ముందుకెళ్లి మన బీసీల 42 శాతం రిజర్వేషన్లను సాధించే వరకు ఒకటిగా పోరాడుదాం అని బిసి ప్రజలు కోరుకుంటున్నారు.

ఏది ఏమైనాప్పటికీ ఈ బీసీల 42 శాతం రిజర్వేషన్ల పేరుతో అన్ని పార్టీలు బీసీలకు మద్దతు తెలుపుతూ బందులో పాల్గొనడం బీసీల 42 శాతం రిజర్వేషన్ సాధించుకుంటాం అని నమ్మకం ఏర్పడింది అని బీసీ నాయకుల కోరుకుంటున్నారు.

# గోశాలకు ఆవు, దూడను దానం చేసిన ఎమ్మెల్యే దొంతి

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 18,తరంగాలు : శ్రీ భద్రకాళి దేవాలయ గోశాలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆవు, దూడను అందజేసినట్లు కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ రామల సునీత తెలిపారు.వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానం గోశాలకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ, తండ్రి నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం ఆవు మరియు దూడను దేవాలయ ధర్మకర్తలు తానుపునూరి వీరస,గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వర్రావుల సమక్షంలో దేవాలయ పర్యవేక్షకులు కాంతికుమార్ కు దేవాలయ గోశాలలో అందజేశారు.



# రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు బీసీల పై చూపెడుతున్న కపట ప్రేమను విడనాడాలి..

❖ శనిగరపు రాజు బీఎస్పీ రాష్ట్ర నాయకులు



పరకాల అక్టోబర్ 18 తరంగాలు :శనివారం రోజున బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ బంధు కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిది ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర నాయకులు శనిగరపు రాజు హాజరై మాట్లాడుతూ బీసీలకు దక్కాల్సిన న్యాయమైన 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేసి తీరాలి, ఎవరి జనాభా ఎంతో వారికంత వాటా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది శనివారం రోజున రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ప్రకటిస్తున్నది అటు కేంద్ర ప్రభుత్వం మద్దతు ప్రకటిస్తున్నది మరి ఇక్కడ బీసీలకు న్యాయం చేయాల్సింది ఎవరో మరి గ్రహించాల్సిన అవసరం ఉందని శనిగరపు రాజుఎద్దేవా చేశరు. ఓసీలకు 10 శాతం రిజర్వేషన్లు బిల్లు పాస్ చేసిన కేంద్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో ప్రకటించాలని అన్నారు. అదే రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిజంగానే బీసీలకు న్యాయం చేయాలని ఉంటే అఖిలపక్ష పార్టీలను కేంద్రానికి వెళ్లి ఎందుకు ఒప్పించ కూడదు అని ప్రశ్నించారు, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే బీసీలకు రిజర్వేషన్లు రాకుండా చేస్తుందని విమర్శించారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పైన బహుజన్ సమాజ్ పార్టీ పూర్తి స్పష్టతతో ఉందని ఉత్తరప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో బీసీలకు 45 శాతం స్థానాలను కల్పిస్తూ మాయావతి చిత్తశుద్ధిని చూపించు కున్నారు. కావున బీసీలు ఇకనైనా ఈ రాజకీయ పార్టీల కపట ప్రేమను గ్రహించి ఈ రాజకీయ పార్టీలను ఓడించి బహుజన్ సమాజ్ పార్టీ మాయావతి తో కలిసి రావాలని శనిగరపు రాజు పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పసుల వినయ్ అంబేద్కర్, కర్రె రమేష్, మేకల విష్ణు, పసుల బిక్షపతి, బీసీ జాక్ మల్లేశం గౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బొచ్చు కల్యాణ్, బొజ్జ హేమంత్ పెద్ద ఎత్తున బీసీ నాయకులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ బందు సంపూర్ణం





నడికూడ అక్టోబర్ 18 తరంగాలు : తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ బంద్‌ను విజయవంతంగా నిర్వహించిన నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్, జాతీయ బిసి సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపల్లి మల్లేష్ గౌడ్ ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లుపై చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. బీసీలకు రాజ్యాంగబద్ధమైన నలబై రెండు శాతం రిజర్వేషన్లు సాధించాలనే డిమాండ్‌తో నడికూడ మండల కేంద్రం లో బస్సు స్టాండ్ వద్ద నిరసన తెలిపి ఈ బంద్‌ను నిర్వహించామని తెలిపారు. ఈ ఉద్యమానికి వ్యాపార, వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలపడం గర్వకారణమని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బీసీలకు నలబై రెండు శాతం రిజర్వేషన్ల సాధనకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బీసీల హక్కులను హరిస్తూ, చట్టబద్ధత ఇవ్వకుండా అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన తప్పుబట్టారు. కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల విషయంలో తీసుకున్న నిర్ణయానికి ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు ఉండదని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆశయ సాధనలో సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్ల విషయంలో పక్షపాత వైఖరి అవలంబిస్తున్నాయని, బీసీల సంక్షేమం పట్ల నిజమైన చిత్తశుద్ధి లేనివని విమర్శించారు. బీసీ హక్కుల సాధనలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని, బీసీ సమాజానికి న్యాయం చేయడమే తమ లక్ష్యమని బుర్ర దేవేందర్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి డా. మాలహల్ రావు, పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని, మండల మహిళా అధ్యక్షురాలు పరకాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ భోగం కమల, మండల సమన్వయ కమిటీ సభ్యుడు పెద్దబోయినా రవీందర్ యాదవ్, నడికూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్ల నవీన్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి దొగ్గేలా వినయ్, వరికోల్ గ్రామ అధ్యక్షుడు దేవ్ రమేష్, కంటాత్మకూర్ గ్రామ అధ్యక్షుడు భైరపాక భద్రయ్య, జిల్లా నాయకులు నారగాని కుమారస్వామి, వంకే రాజయ్య, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వరికేలా కిషన్ రావు, గ్రామ నాయకులు రావుల సురేష్, దుప్పటి ఐలయ్య, తాళ్లపెల్లి యుగేందర్, వివిధ సంఘాలా నాయకులు కొత్త సంజీవా రావు, కుడ్ల రవి, ఆలేటి కుమారస్వామి, పోషణపెల్లి చంద్రమౌళి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.